ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 61-66

# తెలుగు భాషా బోధనలో తాళపత్ర గ్రంథాల పాత్ర

డా. మెండా దేవానంద్ కుమార్

MA.,MA.,BEd.,MEd.,MPhil.,NET.,PhD

తెలుగు శాఖాధ్యక్షులు ,డా. ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్ టి ఆర్ జిల్లా

## 1.0. ఉపోద్ఘాతము :

భావవ్యక్తీకరణ సాధనములలో భాష బలమైనది. మానవుడు పంచేంద్రియాల ద్వారా అనుభవించిన అనుభూతులను ఇతరులతో పంచుకోవడానికి భాషను రూపొందించుకున్నాడు. స్థల కాల దేశ పరిస్థితులను బట్టి భాష రకరకాల మార్పులకు చేర్పులకు గురవుతూ మనుగడ సాగిస్తుంది. భాష మౌలిక స్వరూపమైన ఆదానము ప్రదానలు పర భాషలతో సంపర్కం జరుపుకోవాలి. అప్పుడే భాష జీవ నదిలా ప్రవహించి జీవద్భాషగా పిలవబడుతుంది. భాషా సృష్టికర్తలుగా, పరిరక్షకులుగా నిరక్షరాస్య జానపదులను పేర్కొనవచ్చు. పొట్టకూటి కోసం చేసే ప్రయత్నాల్లో, విరామ సమయాల్లో అప్రయత్నంగా అలవోక నూతన పేర్లు, కూనిరాగాలు, పదాలను సృష్టించుకున్నారు. భాషా సంపదను పరిరక్షించుకోవడానికి మౌఖికంగా ఒక తరం నుండి మరొక తరానికి అందించారు.

లిపిని కనుగొన్న తర్వాత భాషను శాశ్వతం చేయడానికి విభిన్న పద్ధతులను మన పూర్వులు అనుసరించారు. కొండ గుహ పైకప్పులపై చిత్తరువుల రూపంలో, బల్లపరుపు రాతిబండలపై లిఖించారు. జంతు చర్మాలపై లిఖించి చుట్టల రూపంలో భద్రపరిచారు. లేఖన పని సులభతరం చేయడం కోసం తాటిచెట్టు ముచ్చ ఆకులను సేకరించి వాటిని ఎండబెట్టి ఇనుప ఘంటముతో లిఖించారు. అక్షరాలు బాగా కనబడడం కోసం ఆకు పసరు పూసి ఆరబెట్టుకున్నారు. ఆకులు చిరిగి, నలిగిపోకుండా పైన క్రింద గట్టి చెక్కలను ఉంచి తాళ్లతో గట్టిగా కట్టి భద్రపరిచి భావితరాలకు అందించిన స్ఫూర్తి ప్రదాతలు మన పూర్వులు. తాళపత్ర గ్రంథాల్లో మన పూర్వులు ఏ ఏ అంశాలను కూలంకషంగా చర్చించి, అనుభవంతో పరిశోధించి రాసారో తెలియజేయడమే నా వ్యాస ముఖ్య ఉద్దేశ్యం.

**కీలక పదాలు:**

తాళపత్రాలు, మునీశ్వరులు, ఆచార సంప్రదాయాలు, నియమ నిష్ఠలు, ఆరోగ్య సూత్రాలు, మౌఖికం, లిఖిత రూపం, బ్రహ్మ, పంచంగం, జాతకం, గురువు, ఖగోళం.

## 3.0. తాళ పత్ర సృష్టి :

జానపదుల విశ్వాసం ప్రకారం శ్రీ మహావిష్ణువు దివ్యహస్తాల నుండి తాళపత్రాలు బ్రహ్మకు ఇచ్చాడని చెప్తారు. తాళపత్రాలలో నిక్షిప్తం చేయబడిన వేదాలను బ్రహ్మ మహర్షులకు ఇచ్చాడని ప్రగాఢంగా విశ్వసిస్తారు. లక్ష అధ్యాయాలు గల రాజనీతి శాస్త్రాన్ని బ్రహ్మ రచించగా దానిని శుక్రాచార్యుడు అందరూ చదివి తేలికగా అర్థం చేసుకునే విధంగా

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 61-66

1000 అధ్యాయాలకు కుదించి వ్రాశాడు**1**. సద్గుణ మహర్షుల గంటము నుండి జాలువారిన తాళపత్ర గ్రంధాల్లో అనేక రహస్యా నిధులను నిక్షిప్తం చేశారు.

**4.0. బోధనలో తాళ పత్ర గ్రంథాల పాత్ర:**

హిందూ సంస్కృతిలో ప్రతి వ్యక్తి నాలుగు ఆశ్రమ ధర్మాలను విధిగా ఆచరించి జీవన్ముక్తుని పొందవచ్చు. అవి 1) బ్రహ్మచర్యము 2) గృహస్థము 3) వాన ప్రశస్తం 4) సన్యాసం

ఉపనయన సంస్కారము ముగించుకున్న బాలుడు విద్యార్థి దశలోనికి అడుగుపెట్టును. వేద అధ్యయనము, గురుశుశ్రూష, కామ, క్రోధ,లోభ, మద, మాత్సరాలను జయించుట, పెద్దల యందు గౌరవము వినయ విధేయతలను అభ్యసించును. గురువు చతుర్వేదములను వల్లేవేయించి వ్యాకరణ కార్యాలను బోధించును. గురువు తన వద్ద ఉన్న తాళపత్ర గ్రంథాల సహాయంతో రామాయణం, మహాభారతం, భాగవతం అష్టాదశ పురాణాలను బోధించగా శిష్యులు గురుముఖంగా అభ్యసించును.

**5.0. తాళపత్ర గ్రంధాల తయారీ :**

తాళ అంటే తాటి చెట్టు అని అర్థం. పత్రాలు అంటే ఆకులు. తాళపత్రములు అనగా తాటి ఆకులు అని అర్థము. మానవుడు లిపిని కనుగొన్న తరువాత వివిధ రకాల వస్తువులపై రాసే క్రమములో తాటి ఆకుల పైన రాసే విధానాన్ని కనుగొన్నాడు. ఎత్తైన తాడిచెట్టు శిఖరాగ్రమున ఉన్న మువ్వ ఆకును సేకరించి, వేడి నీటిలో పసుపు, కలబంద గుజ్జు కలిపి తాటి ఆకులను మరిగించి ఆరబెడతారు. తరువాత వాటిని చుట్టలుగా చుట్టి కొద్ది రోజులు ఎండలో ఉంచి, కావలసిన ఆకారము, సైజులో కత్తిరించి కట్టగా కట్టుదురు. ఆకులు వంకర టింకరగా ఉండకుండా సాఫీగా ఉండటానికి పైన క్రింద గట్టి చెక్కతో బిగిస్తారు. ఇనుప గంటముతో అక్షరాలను రాసి ఆకు పసరు పూస్తారు. రెండు మూడు గంటలు ఎండబెట్టి తర్వాత కట్టలుగా కట్టుదురు. ఇలా భద్రపరిచిన తాళపత్ర గ్రంథాలు సుమారు 500 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఉంటాయి.

**6.0. తాళపత్ర గ్రంథాల సంరక్షణలో ఆంగ్లేయులు :**

వ్యాపార నిమిత్తం భారతదేశంలో అడుగుపెట్టిన ఆంగ్లేయులు దక్షిణ భారతదేశానికి చెందిన ఆంధ్రదేశాన్ని హస్తగతం చేసుకొని పరిపాలించారు. వారి హయాంలో కొందరు ఆంగ్లేయ అధికారులు తెలుగు భాషను అధ్యయనం చేసే క్రమములో ప్రాచీన తాళపత్ర గ్రంథాలను పరిశీలించారు. అవి జీర్ణావస్థకు చేరి, విరిగిపోవడం చూసి ఎంతగానో చింతించారు. అమూల్యమైన సాహిత్య సంపద కాలగర్భంలో కలిసిపోతుందని తాళపత్ర గ్రంథా లను పునరుద్ధరించడానికి తమ సొంత ధనము, జీవితాలను త్యాగం చేశారు. ప్రజాకవి వేమన శతకాన్ని వెలుగులోకి తెచ్చారు.గ్రామ సమాచారం 'కైఫియత్'లను అచ్చులో తీసుకొచ్చారు. తెలుగు భాష పరిరక్షకులుగా, పోషకులుగా చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ మరియు కల్నల్ మెకంజీ, బిషప్ కాల్డ్వేల్ మొదలైన వారు ముందు వరుసలో నిలుస్తారు.

ఈ తాళపత్ర గ్రంథాల్లో అనేక మర్మాలను నిక్షిప్తం చేయబడినవి. ప్రాచీనకాల జీవన విధానం, మానవ సంబంధాలు, ఆహార నియమాలు, దానధర్మాలు, భక్తి విశ్వాసాలు, వైద్యం, ప్రకృతిలో నిగూఢంగా దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు, వివిధ రకాల ఆకు పసర్లు, వివిధ రకాల

వేర్ల ఉపయోగము, రహస్య నిధులు, మంత్ర తంత్రాలు ఈ తాళ పత్ర గ్రంథాల్లో లిఖించబడ్డాయి. అయితే నిజానికి తాళపత్రాలు అసలు కర్తలైన తొలినాటి మహర్షులు రుషులచే లిఖించబడలేదు. వారు చెప్పగా వినడం ద్వారా అనంత శిష్యకోటి వల్ల ఈ తాళపత్రాలు వ్యాప్తిలోనికి వచ్చాయి.

**7 .0. తాళపత్ర గ్రంథాల వర్గీకరణ :**

1) విద్య వైద్య శాస్త్ర సాంకేతిక విషయాలు
2) భాష సారస్వతములు
3) సంఘసంస్కరణ
4) వేదాంతం
5) కర్మ సంబంధ సిద్ధాంతాలు
6) ఆధ్యాత్మిక విషయాలు
7) వ్రతాలు, నోములు
8) పంచాంగం, జాతకాలు

**8.0. పంచాంగము :**

తాళపత్ర గ్రంథాల్లో పంచాంగము, జాతక చక్రాలకు సంబంధించిన అనేక అంశాలు విపులంగా చర్చించారు. భారతీయ సంప్రదాయాలలో పంచాంగం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రతి సంవత్సరం ఉగాది పర్వ దినం నాడు పంచాంగం వినడం మన ఆచారం. అనంత విశ్వంలో నక్షత్రాలను బట్టి, గ్రహాల గమనము, తిథి, వార ఫలితంగా ఏర్పడే గ్రహణాలు, వర్షాలు, ఎండలు, చలి, ప్రకృతి ప్రళయాలను లెక్కగట్టి పంచాంగ కర్తలు ముందుగానే చెప్తారు. జ్యోతిష్యులు పంచాగం ఆధారంగా రాశులు, పుట్టిన తేదీ, సమయాలను బట్టి జాతకాలు చెప్తారు. జాతకం భవిష్యత్తులో ఏం జరగబోతుందో చెప్పుదురు. కాలాన్ని జనవరి ఫిబ్రవరి అంటూ లెక్కబెట్టడం పాశ్చాత్య సంస్కృతి. ఇలా కాకుండా తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాల ద్వారా కాలాన్ని పరిశీలించడం అన్నది భారతీయ సంస్కృతి. వీటిని పంచాంగాలు అని పిలుస్తారు. దీనిలో సృష్టి మొదట నుంచి ఉన్న సంవత్సరాల గణన ఉంది. మన పంచాంగంలో సుమారు 195 కోట్ల సంవత్సరాల నుంచి లెక్క ఉంది.

**9.0. చదువుల తల్లి సరస్వతి :**

త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు వారి భార్యలు సరస్వతి, లక్ష్మి, పార్వతిదేవి ప్రస్తావన తాళపత్ర గ్రంథాల్లో విస్తారముగా ఉంది. సరస్వతి దేవి స్థిరమైన రాతి పీఠం మీద వీణ పట్టుకొని కూర్చుంటుంది. లక్ష్మిదేవిలా నిలకడ లేని తామర పువ్వులా తన స్థానం ఉండదని చెప్పడమే దీని ముఖ్య ఉద్దేశం. సిరిసంపదలు హరించుకుపోవచ్చు కానీ, నేర్చుకున్న పాండిత్యము, విజ్ఞానము, మేధస్సును ఎవ్వరు దొంగిలించలేరని దీని పరమార్ధం. సరస్వతీదేవి వాహనమైన హంస జ్ఞానము కలది. పాలలో నీళ్లు కలిపి దాని ముందు పెడితే నీటిని వేరుచేసి పాలన మాత్రమే స్వీకరిస్తుంది. అనగా జ్ఞానము వలన విచక్షణను పొందిన వ్యక్తి చెడును విసర్జించి మంచివాడుగా మనుగడ సాగిస్తాడు.

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 61-66

**10.0. గురు శిష్య బంధం :**

'చదువు' అనే మూడు అక్షరాలు జ్ఞానానికి మూల స్తంభాలని తాళ పత్ర గ్రంథాలు ప్రబోధిస్తున్నాయి. పూర్వకాలములో గురుకేంద్రంగా విద్యా బోధించబడింది. ఆధునిక కాలంలో విద్యార్థి కేంద్రంగా విద్యా బోధన జరుగుచున్నది. విద్యా వ్యవస్థలో గురు శిష్యుల సంబంధం వర్తులాకారములో ఉండును. గురువు శిఖరాగ్రాన నిలబడి జీవితాన్ని పణంగా పెట్టి సంపాదించిన జ్ఞానాన్ని ఎంతో ఆర్తితో, ప్రేమతో తన ప్రియ శిష్యునికి దారపోయును. విద్యార్థి ఎంతో శ్రద్ధ శక్తులతో జ్ఞానమును పొందును. గురువుకు మన సంస్కృతిలో విశిష్ట స్థానం కల్పించబడినది. ఛందస్సులోకూడా గురువుకు 'U' ప్రత్యేకమైన స్థానం కలదు. దీర్ఘాక్షరాలు అనగా రెండు మాత్రల కాలంలో ఉచ్చరించబడే అక్షరాలు గురువు. గురువు అంటే సన్మార్గాన్ని బోధించేవాడు, అజ్ఞానమనే అంధకారమును తొలగించు వాడు

2



ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 61-66

డాక్టర్ లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం, తెలుగు శాఖాధ్యక్షులు డా. మెండా దేవానంద్ కుమార్ గారి పర్యవేక్షణలో తెలుగు విద్యార్థులు ప్రాజెక్ట్ గా తాళపత్ర గ్రంథాలను తయారు చేస్తున్నారు. ఇది డిపార్ట్మెంట్ బెస్ట్ ప్రాక్టీస్ గా ఎంపిక చేయబడింది. సుమారు 50 మంది విద్యార్థులు ప్రాచీన, ఆధునిక సాహిత్య ప్రక్రియలలో 50 తాళపత్ర గ్రంథాలను స్వహస్తాలతో రూపొందించి కళాశాల లైబ్రరీ నందు ప్రత్యేకంగా ప్రదర్శించుచున్నారు.

**12..0. ముగింపు :**

సృష్టించబడటం నాశనం కావడం అనేది సృష్టి ధర్మం. పాతవి గతించిపోయి కొత్తవి ఆవిష్కరించడం సహజం. అయితే ఎటువంటి విజ్ఞాన సౌకర్యాలు లేని రోజుల్లో నిప్పు, చక్రము, లిపి కనుగొన్న విషయాలను బావితరాలకు అందించాలనే తపన కలిగిన ఆదిమానవుడు ప్రాతఃకాల స్మరణీయుడు. ఆధునిక కాలంలో మునీశ్వరులు, ఋషులు, సన్యాసులు తమ జీవితాలను ధారపోసి కాలజ్ఞానాన్ని, శాస్త్ర సాంకేతికాంశాలను తాళపత్ర గ్రంథాల్లో పొందుపరిచారు. ఎన్నో సంవత్సరాలు అహోరాత్రులు శ్రమించి, విజ్ఞాననిధిని నిక్షిప్తంచేసి మనకుదించారు. వాటిని తగిన పద్ధతుల్లో భద్రపరచడం, వారి ఆశయాలను, ముందుకు తీసుకెళ్ళడం మనందరి కర్తవ్యం.

**13.0. పాద సూచికలు :**

1. తాళపత్ర రహస్యాలు, రంగిడి మహాలక్ష్మి, పుట సంఖ్య- 195
2. తాళపత్ర రహస్యాలు, రంగిడి మహాలక్ష్మి పుట సంఖ్య- 91

**ఆధార గ్రంథాలు :**

తాళపత్ర రహస్యాలు, రంగినీడి మహాలక్ష్మి, గొల్లపూడి వీరాస్వామి సన్స్, రాజమండ్రి-2010

తెలుగువారి జానపద కళారూపాలు, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, తెలుగు విశ్వవిద్యాలయం-1992

జానపద కళా సంపద, తోమాటి దోనప్ప ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం-1987

తెలుగు సామెతలు మానవ స్వభావం, బి. రామాచార్యులు, శ్రీ లక్ష్మీ ప్రెస్, హైదరాబాద్-1988

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 61-66